# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 22-11-2023 | NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 | సంపుటి :30 | సంచిక:89 | పేజీలు:6 | వెల: రూ.1/-


## ఎన్నికల వేళ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఐటీ దాడులు

హైదరాబాద్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎన్నికల వేళ రాష్ట్రంలో ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పలువురు అభ్యర్థుల ఇండ్లు, కార్యాలయాలు, పరిశ్రమల్లో సోదాలు నిర్వహించిన అధికారులు.. తాజాగా చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ ఇండ్లు, ఆఫీసులపై దాడులు చేశారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ, బంజారాహిల్స్, మంచిర్యాలలో సోదాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా సోదాలు చేస్తున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోని పలువురు వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్ల ఇండ్లలో తనిఖీలు చేస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త రఫిక్ జీవానీ ఇంటిపై కూడా దాడి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర శ్యాం నాయక్ ఫిర్యాదు మేరకు రఫిక్ ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు సమాచారం.కాగా, సోమాజీగూడలోని మాజీ ఎంపీ వివేక్ ఇంట్లో ఐటీ, ఈడీ సోదాలు ముగిశాయి. ఉదయం 5 గంటల నుంచి ఆయన ఇంట్లో రెండు సంస్థలకు చెందిన అధికారులు తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం బ్యాంకు ఖాతాలో నగదు బదిలీకి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.

## పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

### –ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్

హైదరాబాద్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్ఫూర్తితో నిస్వార్థంగా దేశానికి సేవ చేయవలసిన అవసరం ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ఉందని పింగళి వెంకయ్య ట్రస్ట్ వ్యవస్థా పక అధ్యక్షురాలు శ్రీమతి జగదంబ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగావిద్యానగర్ లో పింగళి వెంకయ్య ట్రస్ట్ భవన్ లో ఈ రోజు ట్రస్ట్ చైర్మన్ జగదంబ గారిని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కే బి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.మన భారత స్వాతంత్ర్య చరిత్రలో ముఖ్య ఘట్టాలను ఈ తరానికి చెప్పవలసిన ఆవశ్యకత ఉందని ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జగదాంబ చెప్పారు. మనలో దేశ భక్తి స్ఫూర్తి ని నింపే పతాకం రూపు దిద్దుకున్న ఏప్రిల్ ఒకటవ తేదీన జెండా పండుగను జరపాలనిఆమె విజ్ఞప్తి చేశారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మదినం ఆగస్టు 2 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్న చిరకాల కోరిక కుడా ఇంతవరకు నెరవేరకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ కె బి శ్రీధర్, సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమి వ్యవస్థా పక అధ్యక్షులు డాక్టర్ దేవసేన ఈ కార్యక్రమంలో పాల్గొని జగదంబ ను సన్మానించారు. భారతీయ జాతియ ప తా క ఆవిర్భావ దినాన్ని సెలవుగా ప్రకటించాలని, పింగళి వెంకయ్య వారసత్వాన్ని నలభై ఏళ్లుగా కొనసాగిస్తున్న జగదాంబ కు పద్మశ్రీ ఇవ్వాలి అని అలాగే జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారికి భారతరత్న ఇవ్వాలని కె. బి శ్రీధర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ప్రముఖ సీనియర్ పాత్రి కేయులు శ్రీ ఎస్. వి సూర్య ప్రకాశరావు స్వాగతపన్యాసం పరిచయ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఐపిసి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జ్ నందికొండలరావు ట్రస్ట్ సభ్యులు శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణల 80 లక్షల అద్దాలు మాయే ఉండంగ కాంగ్రెస్ ఎట్ల గెలుస్తదండీ..?: మధిర సభలో సీఎం ప్రశ్న



మధిర:, నవంబర్ 21:కాంగ్రెస్ నేతలు రైతుబంధు వేస్ట్ అంటున్నరని, 24 గంటల కరెంటు అవసరమే లేదని చెప్తున్నరని, ధరణి పోర్టల్ తీసి బంగాళాఖాతంల పడేసి దాని స్థానంల భూమాత తెస్తమంటున్నరని, ఇన్ని తల్కాయలేని మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మి ఓటేస్తే మోసపోతరని ముఖ్యమంత్రి కేసీఆర్ మధర ఓటర్లను హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మధిర నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతదని చెప్పారు.

### కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కాట గలుస్తది

'కాంగ్రెస్ నాయకులు రైతుబంధు వేస్ట్, దాన్ని తీసి బంగాళాఖాతంలో పడేస్తమని అంటున్నరు. మరె రైతుబంధు వేస్టా..? రైతుబంధు కావాలె గదా..? మరె రైతుబంధు ఉండాల్నంటే ఇక్కడ కమల్‌రాజ్‌ను గెలిపించాలె. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే రైతుబంధు ఉండుడే కాదు, ఎకరానికి రూ.10 వేలు ఉన్న రైతుబంధును ఎకరానికి రూ.16 వేలకు పెంచబోతున్నం. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చి వేస్ట్ చేస్తున్నడని అంటున్నరు. మూడు గంటలే చాలు అంటున్నరు. మరె మూడు గంటల కరెంటు చాలా..? చాలదు గదా..? మరె 24 గంటల కరెంటు ఉండాలె గదా..? మరె 24 గంటల కరెంటు ఉండాల్నంటే ఏం జెయ్యాలె..? మధిరల కమల్‌రాజ్‌ను గెలిపించాలె. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కాట గలుస్తది' అని సీఎం హెచ్చరించారు.

'కర్ణాటక ఉప ముఖ్యమంత్రి వచ్చి మేం మా రాష్ట్రంలో 5 గంటల కరెంటు ఇస్తున్నమని గొప్పగ జెప్పిండు. అరె సన్నాసి మాది 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం రా.. నువ్వేం మాట్లాడుతున్నవ్ అని అడిగిన. కాంగ్రెస్ హయాంల మధిరల కరెంటు ఎట్లుండె..? చిల్లకల్లు కాడ వచ్చేది. చిల్లకల్లు కాడ వస్తే రోజూ బ్రేక్ డౌనే. దాన్ని నేనొచ్చినంక ఖమ్మానికి మార్చిన. దాంతోటి మధిరకు శాశ్వతంగ పీడపోయింది. ఇయ్యాల నాణ్యమైన కరెంటు వస్తున్నది. కాబట్టి మీరు ఆలోచన చేసి ఓటెయ్యాలె. పార్టీ వైఖరి, చరిత్రను చూడాలె. మేం అధికారంలోకి రాగానే కాంగ్రెసోళ్లు ఇస్తున్న రూ.200 పెన్షన్‌ను రూ.1000 చేసినం. తర్వాత రూ.2 వేలకు పెంచినం. భవిష్యత్తులో దాన్ని రూ.5 వేలకు పెంచబోతున్నం. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేసినం. 80 లక్షల మందికి అద్దాలు ఇచ్చినం. ఈ 80 లక్షల అద్దాలు మాయి ఉండంగ కాంగ్రెస్ ఎట్ల గెలుస్తదండి..?' అని సీఎం ఓటర్లను ప్రశ్నించారు.

## యువత, విద్యార్థుల కలలను భగ్నం చేసిన కాంగ్రెస్ : మోదీ



జైపూర్, నవంబర్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో ఉంటే అది సమాజానికి అంత హాని తలపెడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్‌లోని కోటాలో మంగళవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు.

నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ర్యాలీకి పూర్తి భద్రత కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. పేపర్ లీక్ బాధ్యులని తాము జైలుకు పంపుతామని, ఇది మోదీ గ్యారంటీ అని చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు శిక్షణ కోసం కోటాకు వస్తారని, విద్యార్థులు, యువత కలలను కాంగ్రెస్ చిదిమేసిందని దుయ్యబట్టారు.

రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. అశోక్ గెహ్లాట్ మాయాజాలం రాజస్థాన్ ప్రజల శక్తి ముందు పనిచేయదని స్పష్టం చేశారు. డిసెంబర్ 3న రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందని ప్రధాని పేర్కొన్నారు. అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రాజస్థాన్ యువత కాంగ్రెస్ నుంచి స్వేచ్ఛ కావాలని కోరుతున్నారన్నారు.

## ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని ముద్ర వేసిన పార్టీలను పక్కన పెట్టాలి : హోం మంత్రి మహమూద్ అలీ



జయశంకర్ భూపాపల్లి, నవంబర్ 21: అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు చేసింది ఏమిలేదు. ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని ముద్ర వేసిన పార్టీలను పక్కన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ హాజరై మాట్లాడారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముస్లింల సంక్షేమం కోసం పెద్ద పీట వేశారన్నారు. మైనారిటీ విద్యార్థుల చదువుల కోసం నూతనంగా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలను ఏర్పాటు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు షాదీ ముబారక్ ఇవ్వాలని ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు.

ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుంది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ముస్లిం కుటుంబ సభ్యులకు ఒకటే విన్నపం.. మన కోసం మన అభ్యున్నతి కోసం పాటు పడుతున్న కేసీఆర్ నాయకత్వం కొనసాగలంటే మళ్లీ భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణా రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు.

ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేసిన రేవంత్‌రెడ్డి తెలుగుదేశం, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు కాంగ్రెస్‌ను నడిపిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బసవరాజు సారయ్య, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## రఘునందన్ రావు ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదు

### –కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలి.. ఎద్దు, ఎవుసం తెలవని సన్నాసులు
### –దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో మంత్రి కేటీఆర్

సిద్దిపేట నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సారి దుబ్బాక కోరుతున్నాం.. రఘునందన్ ఇంటికే అంటూ వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ రావు అనేక లుచ్చా మాటలు చెప్పారని.. ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆరోజు చెప్పిన లుచ్చా మాటలు మళ్ళీ చెబుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలన్నారు. ఎద్దు తెలువదు, ఎవుసం తెలవని సన్నాసులు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అంటూ విరుచుకుపడ్డారు. రైతు బంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కొత్త సరుకు కాదని.. కొత్త సీసాలో పాత సరుకంటూ వ్యాఖ్యలు చేశారు. "ఇక బీజేపీ నుంచి మీ దగ్గర ఓర్రుబోతు ఉన్నడు. మాటలు తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ వస్తే మళ్ళీ చీకటి రోజులే వస్తాయి. ఎన్నికల తరువాత 18 ఏళ్లు నిండిన తరువాత ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మీ అందజేస్తాం. అసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతాం.. రైతుబందు 16 వేలకు తీసుకెళ్తాం.. సిలిండర్ 400 కే ఇస్తాం. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌ను జనవరి నుంచి ఇస్తాం. అడడా చిన్న చిన్న పంచాయతీలు ఉంటాయి.. అన్ని పక్కన పెట్టి కారుకు ఓట్లు గుద్దాలి. ఢిల్లీ నుంచి షేర్లు, బబ్బర్ షేర్లు బయలు దేరిండ్లు. అయినా కేసీఆర్ భయపడటం లేదు.. సింహం సింగిల్‌గానే వస్తుంది.. గుంపులుగా ఎవస్తాయో మీకు తెలుసు" అంటూ మంత్రి కేటీఆర్ కామెంట్స్ చేశారు.

## తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారు



### – కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం
### – నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు
### –మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు
### –అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది
### –కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/- నిరుద్యోగ భృతి ఎక్కడ?
### –కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
### –కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి
### –పెట్రోల్ మీద వ్యాట్ వేసింది కేసీఆర్ ప్రభుత్వమే.. కేంద్ర కాదు
### –కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

హైదరాబాద్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ స్); తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆమె ఆందోళ వ్యక్తం చేశారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..."ఎన్నికల ప్రచారంలో నా మొదటి సమావేశం ఇది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎడ్యుకేటెడ్, ప్రొఫెషనల్స్‌తో పాటు అన్ని సెక్షన్స్ ఉంటాయి. తెలంగాణలో ఈ ఎలక్షన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఎలక్షన్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలపాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయటంలో కేసీఆర్ సర్కార్ విఫలమైంది. కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రి చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు. హైదరాబాద్ లాంటి సిటీని.. నైపుణ్యం ఉన్న యువతను ఉపయోగించుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర చేసిన అప్పులు రాబోయే తరాలకు భారంగా మారుతోంది. దళిత ముఖ్యమంత్రి సంగతి దేవుడెరుగు. డిప్యూటీ సీఎం రాజయ్యను ఆరు నెలలకే తొలగించారు. అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది. కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/- నిరుద్యోగ భృతి ఎక్కడ? కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని బూతులు తిట్టే ప్రభుత్వం తెలంగాణకు అవసరమా? జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిరం ప్రారంభిస్తాం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

### పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది

"2014లో ఆంధ్ర తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ దగ్గర ఎక్కువ డబ్బు ఉండేది. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అయి రెవెన్యూ సెంటర్‌గా మారింది. రెవెన్యూ జనరేట్ చేసే ప్రాంతం తెలంగాణలో హైదరాబాద్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూని డెఫిసిట్ చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుంది. కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ చేయడానికి సత్తా లేకుండా పోయింది. కుటుంబ పాలనా పార్టీ, సరిగ్గా డబ్బు యూస్ చేయలేని పార్టీ మనకు కావాలా..? జూబ్లీహిల్స్‌లో హయ్యర్ పూర్ సెక్షన్ ఉంది. మన ఫ్యూచర్ అప్పుల పాలు అవుతుంది. కోవిడ్ లాంటి టైం లో బారో చేసి ఫైనాన్స్‌ని, ఫ్యూచర్‌కి బర్డెన్ పడకుండా కేంద్ర ప్రభుత్వం నడిపింది. ఒక్క ప్రాజెక్ట్‌ని బీఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. దళిత సీఎం ఎటు పోయింది. జూబ్లీహిల్స్‌లో యంగ్ కాండిడేట్ ఉన్నాడు సపోర్ట్ చేయండి. డెవలప్‌మెంట్ చేసే పార్టీ కావాలి. ప్రజలకు పనికొచ్చే పనులను కేసీఆర్ చేయట్లేదు. పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది. వ్యాట్‌ని కేంద్ర ప్రభుత్వం వేయలేదు. పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన కేసీఆర్.. నేడు తెలంగాణ గురించి అన్ని మాట్లాడుతున్నారు" అని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీఆర్ఎస్ సభకు పక్కాగా ఏర్పాట్లు : మంత్రి తలసాని



హైదరాబాద్, నవంబర్ 21: ఈ నెల 25 వ తేదీన పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్‌తో కలిసి పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణంలోకి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా నగరంలోని 24 నియోజకవర్గాల నుంచి వచ్చే పార్టీ శ్రేణుల వాహనాల పార్కింగ్ కోసం 24 ప్రాంతాలను గుర్తించామని, అక్కడ కూడా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

**నేటి కందం– నేటికి అందం**

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ [illegible]



(22-11-1988 బాబా ఆమ్టేకు ఐక్యరాజ్య సమితి పురస్కారం లభించినట్లు ప్రకటించిన రోజు..)

–రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## జమిలి ఎన్నికలు దేశప్రయోజనాలతో ముడిపడిన అంశం

### –జమిలితో దేశప్రజలకే ప్రయోజనం చేకూరుతుంది
### –జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జమిలి ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇవ్వాలని
### –రాజకీయ పార్టీలను కోరిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్

లక్నో నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జమిలి ఎన్నికల పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలు దేశప్రయోజనాలతో ముడిపడిన అంశమని అన్నారు. జమిలితో దేశప్రజలకే ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే.ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న కోవింద్ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఒకే దేశం ? ఒకే ఎన్నికకు మద్దతు తెలిపారు.

జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జమిలి ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను రామ్‌నాథ్ కోవింద్ కోరారు. ప్రజలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారని అన్నారు. పార్టీతో సంబంధం లేకుండా కేంద్రంలో ఉన్నవారికి కూడా మేలు జరుగుతుందని వివరించారు. 'దేశంలో జమిలి ఎన్నికల కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి నన్ను చైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ అధ్యయనం చేసి జమిలి ఎన్నికలు అమలు చేయడంపై ప్రభుత్వానికి సూచనలు ఇస్తుంది. ఇప్పటికే దేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నాం. అన్ని పార్టీలూ ఏదో ఒక సమయంలో జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చాయి. ఒకే దేశం ? ఒకే ఎన్నికలు అమలు చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకే మేలు జరుగుతుంది. అది బీజేపీ కావొచ్చు.. కాంగ్రెస్ కావొచ్చు. లేదా మరే ఇతర రాజకీయ పార్టీ అయినా కావొచ్చు. అందులో ఎటువంటి వివక్షా లేదు. ముఖ్యంగా ప్రజలే దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఒకేసారి ఎన్నికల ద్వారా డబ్బు ఆదా అవుతుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ అభివృద్ధికి ఉపయోగించవచ్చు. ఇది జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఒక రాజకీయ పార్టీ ప్రయోజనాలతో ముడిపడింది కాదు. అందుకే దేశానికి మేలు జరిగేలా నిర్మాణాత్మకంగా సహకరించాలని అన్ని పార్టీలను అభ్యర్థిస్తున్నాం' అని అన్నారు.కాగా, దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై గత కొంతకాలంగా చర్చ జరుగుతూ వస్తున్నది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కూడా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు జమిలి ఎన్నికలతో ప్రయోజనాలు ఉన్నాయంటే, ఇంకొందరేమో జమిలి ఎన్నికలతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ కోసం కేంద్రం కమిటీని నియమించింది. ఈ కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వం వహిస్తున్నారు.

## ఘనంగా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ మణిదీప్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ మణిదీప్ జన్మదిన వేడుకలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎక్స్ జడ్జ్ నేరెళ్ళ మాల్యాద్రి, ఓ.అ. సభ్యురాలు జ్యోతి, మీడియా చైర్మన్ సంజయ్ గుప్తా, రెడ్ క్రాస్ సభ్యులు స్వరూప, సుజాత, సువర్ణ, సాంబశివరావు మీడియా రాజేష్, తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ చిరంజీవి మణిదీప్ గారిని ఆశీర్వదిస్తూ మీరు సమాజంలో హిందూ ధర్మం పట్ల ఎంతో సేవా కార్యక్రమాల్లో ముందున్నందురు, ఇంకెన్నో సేవా కార్యక్రమాల్లో పాలి భాగస్తులు అవ్వాలని కోరుకుంటూ, ఇంకెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆశీర్వదిస్తున్నాము.. భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ మణిదీప్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి ,మానవ సేవే మాధవ సేవ అనే పదానికి మరోపేరు మణిదీప్. వారు కరోన లో మరియు పేద బ్రాహ్మణ విద్యార్తులకు మరియు రెడ్ క్రాస్ సేవ విద్యార్థుల చదువు కొరకు ల్యాప్ టాప్ గవర్నర్ చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది., బియ్యం వబిఇ. రెడ్ క్రాస్ చేసే ప్రతి కార్యక్రమంలో నేనున్నాను అని ముందుకు వస్తున్నటు వంటి ఉటుకూరి మణిదీప్ రెడ్ క్రాస్ యూత్ కన్వీనర్ జిల్లా కు జన్మదిన శుభాకాంక్షలలో అభినందన లు తెలిపారు

# భారత్‌ను వెంటాడుతున్న ఎలర్జీ సమస్య..!

ఎలర్జీ అనే పదం మనం తరుచుగా వింటున్నాం. ప్రతి కుటుంబంలో ఒక్కరికైనా ఎలర్జీ రుగ్మత ఉంటుంది. మన మిత్రుల్లో ఒకరికి నువ్వులు నా ఒంటికి పడవని, మరొకరికి దుమ్ము పడదని అంటూ ఉండడం తరుచుగా వింటున్నాం. కొన్ని ఆహార పదార్థాలు, వాతావరణ మార్పులు, సీజన్ మారడం, కలుషిత గాలి లాంటివి కొందరికి ఎలర్జీలను కలిగిస్తాయి. ఎలర్జీ అనేది వ్యాధి కాదని, అది ఒక రుగ్మత మాత్రమే అని, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శరీరం అతిగా స్పందించడం లేదా రియాక్ట్ కావడం మాత్రమే అని తెలుసుకోవాలి. ఒంటికి పడని కొన్ని రకాల ఆహార పదార్థాలు తిన్నపుడుగాని లేదా కలుషిత గాలి పీల్చినపుడుగాని శరీరం ఎక్కువగా స్పందించడాన్ని (హైపవర్ సెన్సిటివిటి) ఎలర్జీగా పిలుస్తాం. శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ అతిగా స్పందన చూపడం, ఈ పదార్థాలను శరీరం అంగీకరించక పోవడాన్ని ఎలర్జీగా అర్థం చేసుకోవాలి. సాధారణంగా చిన్నతనంలోనే ఎలర్జీ రుగ్మత అంటుకుంటుంది.

## ఎలర్జీ వంశపారంపర్య సమస్య:

ఎలర్జీ అనేది వంశపారంపర్యంగానే కాకుండా పర్యావరణ మార్పుల వల్ల కూడా కలుగుతుంది. తల్లితండ్రులకు ఎలర్జీ రుగ్మత ఉన్నప్పుడు 50 – 70 శాతం వరకు పిల్లలకు కూడా సంక్రమిస్తుంది. పుప్పొడి రేణువులు, దుమ్ము/ధూళి కణాలు, కొన్ని ఆహార పదార్థాలు, క్రిమికీటకాలు కుట్టడం, కొన్ని ప్రత్యేక ఔషధాలు వాడడం లాంటి కారణాలతో ఎలర్జీ ఉత్పన్నం అవుతుంది. ఇలాంటి హానికారకం కానటువంటి పదార్థాలతో శరీరంలో ప్రతికూల మార్పులు జరిగి ఎలర్జీ రూపంలో తుమ్ములు రావడం, కళ్లు ఎర్రబారడం/నీరు కారడం, దద్దుర్లు ఏర్పడడం, పెదాలు/ముక్కు/కళ్లు లాంటి శరీర అవయవాలకు వాపు రావడం తరుచుగా కనిపిస్తుంది.

## ఎలర్జీ కలిగించే పదార్థాలు (ఎలర్జెన్స్):

శరీరానికి పడని పదార్థాలను 'ఎలర్జెన్స్' అని పిలుస్తారు. చాలా సందర్భాల్లో ఎలర్జెన్స్ వల్ల తీవ్ర ప్రమాదం ఏమీ ఉండదు. ఎలర్జీకి చికిత్సగా మందులు, ఇన్హేలర్స్ లాంటివి వాడి కొంత వరకు కుదుట పడవచ్చు. ఎలర్జీ వచ్చినపుడు కొంత కాలానికి తగ్గినట్లు కనిపిస్తూ కొంత కాలానికి మరో అవయవానికి కూడా సోకవచ్చు. ఎలర్జీ ముదిరి నియంత్రించలేని దుస్థితి కూడా రావచ్చు. సాధారణంగా గుడ్లు, పల్లీలు, నువ్వులు, చేపలు, షెల్‌ఫిష్, ఆవు పాలు, డ్రై ఫ్రూట్స్, గోధమలు, సోయా లాంటి ఆహార పదార్థాలు ఎలర్జీ రుగ్మతను కలిగిస్తాయి. సున్నితంగా పెరిగిన వ్యక్తుల్లో ఎలర్జీ రుగ్మత అధికంగా కనిపిస్తుంది.

## ఎలర్జీ రుగ్మత లక్షణాలు:

ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా గుర్తించబడిన ఎలర్జీ సమస్యలు ఆధునిక వేగవంతమైన జీవనశైలి, వాతావరణ ప్రతికూల మార్పులు, ఆహార అలవాట్లు లాంటి కారణాలతో ఉత్పన్నం అవుతున్నాయి. అస్తమా, చర్మ దద్దుర్లు, కొన్ని ఔషధాలు, ఆహార పదార్థాల నుండి ఎలర్జీ కూడా సమస్యలు జనిస్తున్నాయి. శీతాకాల సీజన్‌లో ఎలర్జీ రుగ్మత వల్ల శ్వాస ఇబ్బందులు, వాపు, నాలుక మందం కావడం, కడుపు నొప్పి, చర్మ చికాకు, నోరు/పెదవులు/ముఖం/కళ్లు వాయడం, మాటల్లో ఇబ్బంది, తల తిరగడం, విరోచనాలు, వాంతులు, గొంతు నొప్పి, బిపీ తగ్గడం, శ్వాస ఇబ్బందులు, మింగడంలో ఇబ్బంది, వికారం లాంటి రుగ్మత లక్షణాలు కనుపిస్తాయి. చర్మ ఎలర్జీ లక్షణాలుగా విపరీతమైన దురద, ఎరుపు రంగు, చర్మం మంటలు, దిమ్మలు, చర్మం పగలడం, పొడి/ పొరలుగా ఉండడం, మంటగా ఉండడం లాంటివి గమనించారు.

## భారత్‌లో ఎలర్జీ సమస్యలకు పరిష్కారాలు:

భారత్‌లో ఎలర్జీ ఒక ప్రధాన రుగ్మతగా గుర్తించబడుతున్నది. దాదాపు 30 కోట్ల (25 – 30 శాతం) భారతీయ పౌరులు ఎలర్జీ రుగ్మత బారిన పడుతున్నారు. మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే దాదాపు 2.5 కోట్ల మంది ఎలర్జీ సమస్యను ఎదుర్కొంటున్నారు. యూకెలో 7 శాతం, ఆస్ట్రేలియాలో 9 శాతం మంది పిల్లలు ఆహార ఎలర్జీకి లోనవుతున్నట్లు తేలింది. యూరోప్‌లో 2 శాతం మంది పెద్దలకు ఈ సమస్య సోకింది. సాధారణంగా చర్మ, ఊపిరితిత్తులు, చెస్ట్, ఈఎన్‌టిలకు సంబంధించిన ఎలర్జీలు అధికంగా నమోదు అవుతున్నాయి. ఫాస్ట్ ఫుడ్స్, నిల్వ ఉన్న పదార్థాలను తీసుకున్నపుడు ఎలర్జీ వస్తుందని గమనించాలి. ఎలర్జీ రుగ్మతను గమనిస్తూ, వైద్య సలహాలు తీసుకుంటూ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంటీహిస్టమిన్ మందులు వాడుతూ పూర్తి అవగాహనతో ఎలర్జీని నియంత్రించవచ్చని తెలుసుకోవాలి. పసుపు, ఆంటీహిస్టమిన్ మందులు, పుదీనా టీ, తేనె, గ్రీన్ టీ, ఆవు నెయ్యి లాంటివి ఎలర్జీని తగ్గిస్తాయి.

మన శరీర ధర్మాన్ని బట్టి, మన ఒంటికి పడని ఆహార పదార్థాలను దూరం చేసుకుంటూ, ఎలర్జీ కలిగిన వెంటనే తగు వైద్య సలహాలు తీసుకొనడం మంచి మార్గం. సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతక దుస్థితి రావచ్చు కాబట్టి అజాగ్రత్త పనికి రాదని గమనించాలి. భారతంలో దాదాపు 30 శాతం వరకు పిల్లలు/ పెద్దలు ఎలర్జీ వలలో పడుతున్నందున వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య సాధనకు సహకరిస్తాయని మరువరాదు.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# బాధితులకు వివక్షత లేకుండా పరిహారం చెల్లించాలి.. మాజీ మంత్రి గంటా



అమరావతి, నవంబర్ 21:విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో బాధితులకు అందించే నష్టపరిహారం విషయంలో వివక్షత లేకుండా అందరికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారాన్ని చెల్లించాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇవాళ టీడీపీ నాయకుల బృందం ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఇంత పెద్ద ప్రమాదం జరగడం ఇదే మొదటి సారని, బోట్ యజమానుల బాధలు విన్నామని, ప్రభుత్వం 80శాతం నష్టం పరిహారం అందిస్తామంటున్న నేపధ్యంలో అన్ని ఇతర అనుబంధ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బోట్ లో వున్న సామాగ్రిని కూడా పూర్తిస్థాయిలో లెక్క కట్టాలని మత్స్యశాఖ అధికారులను కోరామన్నారు. మత్స్యకారులంతా శాశ్వతంగా కోలుకునేలా ఎలాంటి షరతులు లేకుండా ఉదారంగా సహాయం చేయాలన్నారు. అదేవిధంగా బోటు వయస్సుతో నిమిత్తం లేకుండా సాయం చేయాలని, సర్వీస్ ను లెక్క కడితే నష్టపోతారని, పూర్తి నష్టపరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారాలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

న్యూఢిల్లీ, నవంబర్ 21:ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారాలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్‌ను సంచలనం కలిగించకుండా మరియు రెస్క్యూ ఆపరేషన్లు జరుగుతున్న సొరంగం సైట్‌కు సమీపంలోని లైవ్ పోస్ట్‌లు/ వీడియోలను చేపట్టకూడదని సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ టెలి విజన్ ఛానెల్‌లకు ఈరోజు ఒక సలహా జారీ చేసింది. కెమెరామెన్లు, రిపోర్టర్లు లేదా పరికరాలు కార్యకలాపాల సైట్‌కు సమీపంలో లేదా చుట్టుపక్కల ఉండటం వల్ల వివిధ ఏజెన్సీల ద్వారా మానవ ప్రాణాలను రక్షించే కార్యకలాపానికి ఎటువంటి అంతరాయం లేదా భంగం కలగకుండా చూసుకోండి.

2 కి.మీ-నిర్మించిన సొరంగం భాగంలో చిక్కుకున్న కార్మికుల మనోధైర్యాన్ని ఉంచడానికి ప్రభుత్వం నిరంతరం కమ్యూనికేషన్‌ను కొనసాగిస్తోంది మరియు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. 41 మంది కార్మికులను సురక్షితంగా తరలించేందుకు వివిధ ప్రభుత్వ సంస్థలు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయి. సొరంగం చుట్టూ జరుగుతున్న ఆపరేషన్ చాలా మంది ప్రాణాలను కాపాడే అత్యంత సున్నితమైన స్వభావం కలిగి ఉంటుంది.

# కొంచెం ఆలస్యం లేకుండా సకాలంలో ప్రమోషన్లను నిర్ధారించడానికి ఆసక్తిగా ఉంది: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 21:కేంద్ర రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ & టెక్నాలజీ; ఓసీూ ఖటూ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఆనీఖు (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ & ట్రైనింగ్) ఎటువంటి ఆలస్యం లేకుండా సకాలంలో పదోన్నతులు కల్పించడానికి ఆసక్తిగా ఉందని చెప్పారు.



న్యూఢిల్లీలో తనను కలిసిన సెంట్రల్ సెక్రటేరియట్ రాజ్‌భాషా సేవా సంఘటన్ ప్రతినిధి బృందంతో మంత్రి మాట్లాడారు. మాన్ పదోన్నతులకు ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా ఆలస్యమైన పదోన్నతుల కేసుల బ్యాక్‌లాగ్‌ను తొలగించినందుకు ప్రతినిధి బృందం సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు మరియు రాజ్‌భాషా అధికారులకు సంబంధించిన మిగిలిన కేసులను కూడా అదే విధంగా పరిష్కరించాలని అభ్యర్థించారు.

వివిధ కేడర్‌లలోని ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడం పట్ల డిఓపిటి, సిబ్బంది మంత్రిత్వ శాఖ సమానంగా ఆందోళన చెందుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ హామీ ఇస్తూ, ఈ ఏడాది జూన్‌లో 1,592 మంది అధికారుల సామూహిక ప్రమోషన్‌కు డిఓపిటి ఆమోదం తెలిపింది. తక్షణ ప్రభావంతో తాత్కాలిక ప్రాతిపదికన గ్రా ల పోస్టుకు యాాలు.

మొత్తం ప్రక్రియను వ్యక్తిగతంగా సమీక్షించిన మంత్రి ఇంచార్జి డిఓపిటి డాక్టర్ జితేంద్ర సింగ్ ఆదేశాల మేరకు ప్రమోషన్‌లు వేగవంతం చేయబడాయి.

గత ఏడాది మాత్రమే దాదాపు 9,000 సామూహిక ప్రమోషన్లు జరిగాయని, అంతకు ముందు మూడు సంవత్సరాల్లో 4,000 ప్రమోషన్లను డిఓపిటి మంజూరు చేసిందని మంత్రి చెప్పారు.

సామూహిక పదోన్నతులను ఆమోదించడంలో డాక్టర్ జితేంద్ర సింగ్ వ్యక్తిగత జోక్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతినిధి బృందం సభ్యులు తమ కేడర్‌లో ప్రమోషన్ విధానాన్ని సమీక్షించాలని ఇంచార్జి మంత్రి డిఓపిటిని అభ్యర్థించారు, ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని ప్రభావితం చేస్తుంది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే మరియు పని చేసే అధికారులకు పనికి అనుకూలమైన వాతావరణాన్ని అందించాలని మరియు అదే సమయంలో సకాలంలో సేవా ప్రయోజనాలను అందించాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చాలా ఆసక్తిగా ఉన్నారని, తద్వారా వారు తమ వంతుగా అందించడానికి ప్రేరేపించబడాలని అన్నారు. దేశ నిర్మాణం.

గత తొమ్మిదేళ్లలో, ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, ఖాళీలు లేకపోవడం వల్ల గత వారసత్వంగా ఉన్న దీర్ఘకాలిక స్తబ్దత సమస్యలను ప్రభుత్వం కాలానుగుణంగా సమీక్షించిందని మంత్రి చెప్పారు. ఉన్నత తరగతులు మరియు ఇతర సిబ్బంది సమస్యలు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాటాడుతూ, పరిపాలనలోని అత్యల్ప స్థాయిలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు తమ మొత్తం సర్వీస్ పదవీకాలాన్ని 30 నుండి 35 సంవత్సరాల వరకు ఒక్క పదోన్నతి పొందకుండానే కొన్ని కేడర్‌లలో మరియు నిర్దిష్ట స్థాయిలలో దీర్ఘకాలిక స్తబ్దత గురించి ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. డిపార్ట్‌మెంట్‌లోని సీనియర్ అధికారులందరితో తాను ఈ సమస్యను చర్చించానని, పరిపాలన యొక్క మధ్య మరియు దిగువ స్థాయిలలో స్తబ్దతను నివారించడానికి అనేక వినూత్న చర్యలు ప్రారంభించినట్లు డిఓపిటి మంత్రి చెప్పారు.

గత ప్రభుత్వాలు తీసుకున్న అసందర్భ నిర్ణయాలు లేదా వక్రీకరించిన నిబంధనల వల్ల చాలా కేసుల్లో పదోన్నతులలో స్తబ్దత ఏర్పడిందని డాక్టర్ జితేంద్ర సింగ్ విచారం వ్యక్తం చేశారు.

ఇటీవలి సంవత్సరాలలో క్లియర్ చేయబడిన 4,000 పదోన్నతులలో కొన్నింటిలో, కేసులు సబ్ జడ్జిగా ఉన్నప్పటికీ, న్యాయ నిపుణులను సంప్రదించి, న్యాయపరమైన పరిశీలన కోసం చెల్లుబాటు అయ్యే నిబంధనలను రూపొందించడం ద్వారా ప్రభుత్వం పదోన్నతులు మంజూరు చేసిందని మంత్రి చెప్పారు.

CSS కేడర్‌కు చెందిన ఈ ఉద్యోగులకు పెద్దఎత్తున పదోన్నతి కల్పించడం కోసం గత నెలల్లో డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షతన DoPTలో అనేక రౌండ్ల ఉన్నత స్థాయి సమావేశాల తర్వాత ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, పాలనా సౌలభ్యం మరియు ఎంప్యానెల్‌మెంట్‌లో నిష్పాక్షికతను తీసుకురావడానికి, ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో, విధివిధానాలను మెరుగుపరిచింది, తద్వారా ఎలాంటి ఆత్మాశ్రయ ప్రాధాన్యతలను నిర్వహించడం లేదు. పదోన్నతులు.

''హ్యూమన్ ఇంటర్‌ఫేస్‌ను తగ్గించడానికి అధునాతన సాంకేతిక సాధనాలను ఉపయోగించి విధానాలు మరింత హైటెక్ చేయబడ్డాయి,'' అన్నారాయన. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా, కాలం గడిచే కొద్దీ కాలం చెల్లిన లేదా అసంబద్ధంగా మారిన 1,600 నిబంధనలను ప్రభుత్వం తొలగించిందని డిఓపిటి మంత్రి తెలిపారు.

''ఇదంతా ప్రజలకు సమర్ధవంతమైన మరియు సకాలంలో ఫలితాలను అందించడానికి మాత్రమే ఉద్దేశించబడింది, కానీ ఉద్యోగులు వారి సామర్థ్యాన్ని ఉత్తమంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది'' అని ఆయన చెప్పారు.

# అజాది కా అమృత్ మహోత్సవం-భారతదేశం-2023

న్యూఢిల్లీ, నవంబర్ 21:భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము బాదంపహార్ – టాటానగర్ ఓఇఓజ అనే మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు; బాదంపహార్ – రూర్కెలా వీక్లీ ఎక్స్‌ప్రెస్; మరియు నేడు (నవంబర్ 21, 2023) ఒడిశాలోని బాదంపహార్ రైల్వే స్టేషన్ నుండి బాదంపహార్ – షాలిమార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్. ఆమె కొత్త రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్‌ను కూడా వాస్తవంగా ప్రారంభించారు; రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్ యొక్క స్మారక ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది; మరియు ఈ సందర్భంగా బాదంపహార్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

సభను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. ఏ ప్రాంతమైనా అభివృద్ధి అనేది ఆ ప్రాంతం కనెక్టివిటీపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అది రైలు, రోడ్లు లేదా తపాలా సేవలు – ఈ సేవలన్నీ ప్రజల జీవితాలను సులభతరం చేస్తాయి. ఈరోజు ప్రారంభించిన మూడు రైళ్లు జార్ఖండ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి పొరుగు రాష్ట్రాలకు ప్రయాణించడానికి స్థానికులకు సహాయపడతాయని ఆమె అన్నారు. ఒడిశాలోని పారిశ్రామిక పట్టణం రూర్కెలాను సందర్శించడంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని ఆమె తెలిపారు.

సెల్‌ఫోన్‌లు, కొరియర్ సేవల ట్రెండ్ పెరుగుతున్నప్పటికీ ఇండియా పోస్ట్ తన ఔచిత్యాన్ని కోల్పోలేదని రాష్ట్రపతి అన్నారు. రాయంగ్‌పూర్‌లో కొత్త పోస్టల్ డివిజన్ ప్రారంభోత్సవం ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఈ ప్రాంత ప్రజలు ఇప్పుడు తపాలా సేవలను సులభంగా పొందగలుగుతారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

గిరిజన వర్గాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్రపతి తెలిపారు. 2013–14 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో దాదాపు మూడు రెట్లు పెరిగాయని ఆమె పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి లేకుండా సమ్మిళిత అభివృద్ధి అసంపూర్ణమని ఆమె అన్నారు. అందుకే గిరిజన సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. స్వీయ అభివృద్ధికి ఒకరి ప్రయత్నం కూడా అవసరమని ఆమె ఉద్ఘాటించారు. కావున యువత తమ జీవితంలో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి.

పీవీటీజీల అభివృద్ధికి ప్రభుత్వం ఈ ఏడాది జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా పీఎం జన్మన్ (పీఎం-జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్)ను ప్రారంభించిందని రాష్ట్రపతి తెలిపారు. గిరిజన సోదర సోదరీమణుల ప్రగతికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆమె అన్నారు. ఈ అమృత్‌కాల్‌లో ఈ కార్యక్రమం ప్రజలను అభివృద్ధితో అనుసంధానం చేస్తుందని మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడంలో కూడా సహాయపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

కార్యక్రమం ముగిసిన తర్వాత, రాష్ట్రపతి బదంపహార్ నుండి రాయంగ్‌పూర్ వరకు బదంపహార్ – షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు.

# మరో గ్రహంలో భూమిపై గతంలో జీవించిన డైనోసార్లు..!

న్యూఢిల్లీ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భూమిపై గతంలో జీవించిన డైనోసార్లు ప్రస్తుతం మరో గ్రహంలో జీవించి ఉండే అవకాశం ఉన్నట్టు తాజా అధ్యయనం చెప్తున్నది. భూమిపై నిజ జీవితంలో కనిపించిన జురాసిక్ వరల్డ్ ప్రస్తుతం మరో గ్రహం మీద ఉనికిలో ఉండొచ్చని వెల్లడించింది. మరో గ్రహంపై ఉన్న ఈ గ్రహాంతర జీవులను గుర్తించే సాంకేతిక పరిజ్ఞానం భూమిపై నివసించే మానవులకు ఉన్నదని పరిశోధకులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అధ్యయనం రాయల్ అస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమైంది. భూమికి దూరంగా ఉన్న ఇతర గ్రహాలపై డైనోసార్ జాతులు జీవించి ఉండే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. డైనోసార్లు జీవించిన కాలంలో భూమిపై అత్యధికంగా 30 శాతం ఆక్సిజన్ ఉండేదని, కానీ ప్రస్తుతం భూమిపై ఆక్సిజన్ స్థాయిలు 21 శాతం మేరకే ఉన్నాయని తెలిపింది. యనం చెప్తున్నది. భూమిపై నిజ జీవితంలో కనిపించిన జురాసిక్ వరల్డ్ ప్రస్తుతం మరో గ్రహం మీద ఉనికిలో ఉండొచ్చని వెల్లడించింది. మరో గ్రహంపై ఉన్న ఈ గ్రహాంతర జీవులను గుర్తించే సాంకేతిక పరిజ్ఞానం భూమిపై నివసించే మానవులకు ఉన్నదని పరిశోధకులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అధ్యయనం రాయల్ అస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమైంది. భూమికి దూరంగా ఉన్న ఇతర గ్రహాలపై డైనోసార్ జాతులు జీవించి ఉండే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. డైనోసార్లు జీవించిన కాలంలో భూమిపై అత్యధికంగా 30 శాతం ఆక్సిజన్ ఉండేదని, కానీ ప్రస్తుతం భూమిపై ఆక్సిజన్ స్థాయిలు 21 శాతం మేరకే ఉన్నాయని తెలిపింది.

# రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం



న్యూ డిల్లీ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); అమెరికా నావికా దళానికి చెందిన ఓ భారీ విమానం రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన హవాయిలోని మెరైన్ కోర్ బేస్‌లో చోటు చేసుకుంది. సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు వెంటనే అప్రమత్తమై సహాయం చేయడంతో విమానంలోని సిబ్బంది ప్రాణాలతో బయటపడ్డారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అమెరికా నౌకా దళానికి చెందిన పీ-8ఏ పొసెడాన్ విమానం రన్‌వేపై అదుపుతప్పి హవాయి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు విమానాన్ని చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. విమానంలోని సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. విజిబిలిటీ తక్కువగా ఉండటం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# బాధితులకు అండగా ఉంటాం.. కుట్రకోణం ఉంటే క్రిమినల్ చర్యలు.. వైవీ సుబ్బారెడ్డి

అమరావతి, నవంబర్ 21: విశాఖ చేపలరేవులో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని వైసీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఇవాళ ప్రమాద ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని ఇప్పటికే సిఎం జగన్ ఆదేశించారని, ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందన్నారు. ఈ ఘటనలో కుట్రకోణం దాగి ఉందని తెలితే ఖచ్చితంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. బోటు ఖరీదు రూ.30 నుంచి 50లక్షల వరకూ ఉన్నప్పటికీ అందులో 80శాతం ప్రభుత్వం భరిస్తుందని, పరిహారం గతంలో మాదిరిగా ఆలస్యం కాకుండా త్వరలోనే అందిస్తామన్నారు. మునిగిపోయిన బోట్లను తక్షణమే తొలగించాలని పోర్టు అధికారులను కోరామని, ఇతర బోట్లకు



అడ్డంకి లేకుండా మునిగిన బోట్లను త్వరలో బయటకు తీస్తామన్నారు. ఈ ప్రమాద కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఏడుగురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నారని, విచారణ కూడా వేగవంతంగా జరుగుతుందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఎందుకు పనిచేయలేదో అనే అంశంపై కూడా విచారణ చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్‌ను ఆదేశించామన్నారు.

# జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నిధులు విడుదల చేసిన జగన్

అమరావతి, నవంబర్ 21:ఓఎన్జీసీ పైపులైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు వర్చువల్‌గా డబ్బు విడుదల చేశారు ఎపి ముఖ్యమంత్రి జగన్ .. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేశారు. కాగా, భారీ వర్షాల కారణంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇవాల్టి సూళ్లూరుపేట నియోజకవర్గం పర్యటన వాయిదా పడింది.. అయితే, సూళ్లూరుపేట వేదికగా తలపెట్టిన కార్యక్రమాన్ని తాడే పల్లి నుంచి కొనసాగించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నాం. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్ పోన్ చేసుకున్నాం. కానీ, మనం ఇవ్వాలనుకున్న, చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికీ ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం అన్నారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నాం. ఆ కార్యక్రమం వీలునుబట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామని ప్రకటించారు సీఎం వైఎస్ జగన్.మరోవైపు, ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7 వేల 50 మంది, మొత్తంగా 23,458 మంది మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నాం అని తెలిపారు సీఎం జగన్.. నెలకు రూ.11,500 చొప్పున చెల్లించే ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడాం.. వారి తరఫున ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశల్లో 323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించాం. 4వ విడత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ.161 కోట్లు పరిహారం ఈరోజు ఇక్కడి నుంచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

# బీఆర్ఎస్ ఈసారి గెలిస్తే కేసీఆర్ మనవడికి మంత్రి పదవి - రేవంత్ రెడ్డి



వనపర్తి, నవంబర్ 21: కేసీఆర్ కు మూడోసారి అధికారం ఇస్తే ఆయన మనవడికి కూడా మంత్రి పదవి ఇస్తాడంటూ సెటైర్ వేశారు టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి . ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు ఎదురైనా.. ఏపీలో పార్టీ నష్టపోయినా.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి అని కోరారు. పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు దండుపాళ్యం ముఠా మాదిరిగా దోచుకున్నారని, ఈ సారి అవకాశం ఇస్తే ప్రజల ప్రాణాలే కాదు.. కిడ్నీలను కూడా అమ్ముకుని.. బలిపశువులను చేస్తారని ఆరోపించారు.వనపర్తిలో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాక ముందు.. వచ్చాక కూడా పాలమూరు జిల్లా అభివృద్ధిలో వెనుకబడే ఉందన్నారు . వనరులు ఉన్నా.. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయలన్న ఆలోచన చేయకపోవడం వల్ల వెనుకబాటుకు గురైందన్నారు. రాష్ట్రానికి పాలమూరు బిడ్డ నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా వలసల జిల్లాగా కాకుండా అభివృద్ధికి నమూనగా రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దే అవకాశం ఈ జిల్లా బిడ్డలు తీసుకోవాలని కోరారు.

మంత్రి నిరంజన్ రెడ్డి నీళ్ల నిరంజన్ కాదు.. కమీషన్ల నిరంజన్ అని ఆరోపించారు రేవంత్ రెడ్డి. ఉద్యమ టైమ్ లో ఏమీ లేదని చెప్పిన నిరంజన్ కు వందల ఎకరాలు ఎక్కడివని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌజ్ లు కట్టుకుంటుంటే? మంత్రి నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌజ్ లు కట్టుకుంటున్నారని చెప్పారు. నిరంజన్ రెడ్డి వందల ఎకరాల భూములను కబ్జా పెట్టాడని ఆరోపించారు. గుడి, బడి తేడా లేకుండా భూములన్నీ నిరంజన్ రెడ్డి మింగేశారని చెప్పారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటకే నిధులు కేటాయించారని చెప్పారు. కేసీఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి, రోడ్డు వేసింది అనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కదా అని అన్నారు. 9 ఏళ్లలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. తెలంగాణ వచ్చాక 4 కోట్ల ప్రజల కలలు నెరవేరాయా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకుల ఇండ్లల్లో మాత్రమే కనకవర్షం కురిసింది.. కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం మాత్రం కుప్పకూలింది అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు.

వ్యవసాయ మంత్రికి వ్యవసాయం గురించి తెలుసో తెలియదో తనకు మాత్రం తెలియదన్నారు. లాల్చీ వేసుకున్న వారు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టుకున్న వారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు అన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డిలా అనుకుంటున్నాడని, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు నిరంజన్ రెడ్డి తీరు ఉందన్నారు. రైతులను పొట్టనపెట్టుకున్న నరహంతక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జి. చిన్నారెడ్డి తెలంగాణ సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యారంగంలో వనపర్తిని అనాడు నెహ్రూ ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వనపర్తికి తెలంగాణ సాధనలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేయండి- తెలంగాణ ఓటర్లకు స్టాలిన్ పిలుపు

చెన్నై, నవంబర్ 21: తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) ప్రకటించింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక ప్రకటనలో కోరారు.

తమిళనాడులో డీఎంకే కాంగ్రెస్‌కు మిత్రపక్షం, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష భారత కూటమిలో రెండు పార్టీలు ఒకే గూటికి చేరుకున్నాయి. దీనిలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ కు ఆ పార్టీ మద్దతు ప్రకటించింది..

# అవును నేను కరసేవకుడినే-బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న తన ఇలవేల్పు అని పలు వేదికలపై చెప్పిన కేసీఆర్ వేములవాడ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ కు మద్దతుగా బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. రాజన్న గుడి దగ్గర ప్రజలనుద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ.. వేములవాడ అభివృద్ధే ధ్యేయంగా బీజేపీ తరపున డాక్టర్ చెన్నమణి వికాస్ పోటీచేస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ ఎస్ లాగా దోచుకోవాలనే ఉద్దేశం ఆయనకు లేదన్నారు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ వేములవాడ అభివృద్ధికి చేసిందేమీ లేదు. దర్గా కట్టించినా సీఎం కొడుకు నాస్తికుడు, హిందూ వ్యతిరేకి అని చెప్పడంలో ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదన్నారు. తాను అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే బాబ్రీ మసీదు కూల్చివేతపై కేసీఆర్ మాట్లాడుతున్నారని, తాను కరసేవలో పాల్గొన్నానని గర్వంగా చెప్పుకుంటున్నారన్నారు.

# గంగపుత్రుల కుటుంబాల్లో సంతోషం నింపడమే బీఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్, నవంబర్ 21: సమైక్య పాలనలో రూ.400 కోట్లు కూడా లేని మత్స్య పరిశ్రమను రూ.30వేల కోట్లకు కేసీఆర్ నాయకత్వంలో పెంచుకున్నామని, మరింత పెంచుకునేందుకు తోడ్పాటు అందిసామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత(ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ) అన్నారు. ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవితతో గంగపుత్ర సంఘం సభ్యులు భేటీ అయ్యారు. ప్రతి గంగపుత్ర కుటుంబంలో సంతోషం నింపటమే తమ లక్ష్యమని, అందుకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గంగపుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘు నాయకులు అల్లుల నారాయణ, బట్టు సాయిరాం, తోపారం గంగాధర్, బాల గంగాధర్, రమేష్ తో పాటు గంగపుత్ర సంఘానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...

## - అభివృద్ధి చేసి చూపిస్తా: స్వతంత్ర అభ్యర్థి గుర్రం సత్యనారాయణ



ఖమ్మం, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గ స్వతంత్ర ఏమ్మెల్యే అభ్యర్థి గుర్రం సత్యనారాయణ రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు అయినప్పటికీ ఇప్పటికి కొన్ని గ్రామాలలో కనీసం రోడ్ సదుపాయాలు కూడా లేవని ఆయన ఆరోపించారు..నియోజకవర్గం అంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న అని చెప్పుకుంటున్న ఈ ప్రజాప్రతినిధి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తారు అని ఆయన అన్నారు. ఈ గ్రామాలలో పిల్లలు చదవడానికి పాఠశాలలు లేవు, పేద ప్రజలకు ఏదైనా జబ్బు చేస్తే చూపించుకోవడానికి సరైన హాస్పిటల్ లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తను ఖమ్మం నియోజకవర్గ స్వతంత్ర ఏమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. మీ అమూల్యమైన ఓటును "ఓడ" గుర్తుపై వేసి నన్ను గెలిపించండి అని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామాల్లో రోడ్డు సౌకర్యం, ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశం ధ్యేయంగా మీ ముందుకు వచ్చాను అని ఆయన అన్నారు.

# ప్రైమ్ మినిస్టర్ జూట్ బోలో యోజన

## -ప్రపంచంలో పొరపాటున కూడా నిజాలు మాట్లాడని ఏకైక ప్రధాని నరేంద్రమోదీ

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్

జైపూర్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉండటంతో రాజకీయ వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రెండు పార్టీల నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయం రసవత్తరంగా మారింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రధాని నరేంద్రమోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.

### ప్రైమ్ మినిస్టర్ జూట్ బోలో యోజన

రాజస్థాన్‌లో గత ఐదేండ్లుగా తాము చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరుతున్నామని, బీజేపీ నేతలు మాత్రం విద్వేష ప్రసంగాలు, అసత్యపు ప్రచారంతో ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నదని జైరామ్ రమేశ్ ఆరోపించారు. ఈ ప్రపంచంలో పొరపాటున కూడా నిజాలు మాట్లాడని ఏకైక ప్రధాని నరేంద్రమోదీ అని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నరేంద్రమోదీ తీసుకొచ్చిన అతిపెద్ద పథకం పేరు 'ప్రైమ్ మినిస్టర్ జూట్ బోలో యోజన' అని ఆయన మండిపడ్డారు. తాము రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తున్నామని, మళ్లీ గెలిపిస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 భృతి చెల్లిస్తామని చెబుతున్నామని జైరామ్ రమేశ్ తెలిపారు. ప్రధాని మోదీ, ఇతర బీజేపీ నేతలు మాత్రం రాజస్థాన్‌లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అసత్యపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లో, ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో అత్యాచారాలు జరగడం లేదా..? అని ప్రశ్నించారు.ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఒక దగ్గర ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయని, కానీ కేవలం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నట్టు మాట్లాడం కరెక్టు కాదని జైరామ్ రమేశ్ చెప్పారు. బీజేపీ నేతల అబద్ధపు ప్రచారంతో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చెడ్డపేరు రావడం లేదని, రాజస్థాన్ రాష్ట్రానికి కూడా చెడ్డ పేరు వస్తున్నదని మండిపడ్డారు.

# ప్రచారంలో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మహబూబ్‌నగర్, నవంబర్ 21:గద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. గద్వాల్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి జనాలు జేజేలు కొడుతున్నారు. గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలోని మార్లబీడు, జిల్లడబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో వివరిస్తూ ప్రజల మధ్యకు వెళుతున్నారు.సీఎం కేసీఆర్ నూతన మేనిఫెస్టోలో రైతులకు మహిళలకు బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నూతన మేనిఫెస్టోలో రైతుబంధు 12వేల రూపాయలు అదేవిధంగా ఆసరా పింఛన్ రూ.3,016 పెంచుతూ ప్రతి ఏడాది 500 రూపాయలు పెంచుతూ 5000 రూపాయల వరకు, అదేవిధంగా మహిళలకు 3,016 రూపాయలు, గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే, తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్ళకు సన్నబియ్యం 93లక్షల కుటుంబాలకు ఆరోగ్య భీమా రైతు బీమా తరహాలోని మరణించిన వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ప్రపంచంలోనే నిర్ణయించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ను, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూర్యాపేటను కోనసీమగా మార్చిన ఘనత కేసీఆర్‌దే : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, నవంబర్ 21: ఇచ్చిన మాట ప్రకారం చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన సాహసి, తెలంగాణ ముద్దుబిడ్డ కేసీఆర్ అని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్ రెడ్డిఅన్నారు. మంగళవారం సూర్యా పేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దేశంలో సామాన్యుడికి అభివృద్ధి ఫలాలు ఎలా చేరాలో పాలనలో చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.

సూర్యాపేట అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కరువు నేల అయిన సూర్యాపేటను కాళేశ్వరం జలాలతో సాగు, తాగు నీరు అందించి సమస్యలు లేకుండా చేశారన్నారు. సూర్యాపేటను కోనసీమాగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది. అడిగినన్ని నిధులు అందించి అనేక అభివృద్ధి పనులకు సహకరించారన్నారు. సూర్యాపేటలో యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైపోర్టు, ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పటు చేయాలి. అలాగే ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయాలని కేసీఆర్‌ను కోరారు. ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేటను టూరిస్టు సర్కిల్‌గా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి



సికింద్రాబాద్ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్ లోని చిలుకల గూడ, కింది బస్తీ, శ్రీనివాస్ నగర్,మార్కండేయ నగర్ ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్తూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు. బీసీ నీ బిజెపి సీఎం అభ్యర్థిగా ప్రకటించారని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ బిజెపి తోనే సాధ్యమని,మోడీ నగరంలో జరిగిన ఓ సభలో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, తాను ఎమ్మెల్యే అయ్యాక సికింద్రాబాద్ రూపు రేఖలు మార్చుతామని వెల్లడించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏ బస్తీ చూసినా సమస్యలు పేరుకుపోయాయని,పార్శి గుట్టను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి తిరిగి ఇటువైపు కూడా చూడలేదని అన్నారు.

# జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి

## - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్



ఖమ్మం, నవంబర్ 21:(నేటి నిజం ప్రతినిధి): ఈనెల 22న ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరుగు ఖమ్మం నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనమును జయప్రదం చేయుటకు జల గం నగర్, బల్లేపల్లి గ్రామంలో జరిగి న సన్నాహక సమావేశంలో మల్లి బాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడు తూ...రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన నాయకులు, ఖమ్మం జిల్లా నలుమూలల అభివృద్ధి చేసి, వ్యక్తి గత స్వార్థాలకు ప్రయోజనాలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టి కేవలం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని గతంలో యాదవ కురు మలను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మం జూరు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మూడుమంతల గంగరాజు, బమ్మిడి శ్రీనివాస్, చింతల ఉపేందర్, పొదిల భూపతి, పొదిల బిక్షం యాద వ్, బరిగల ఉపేంద్ర తదితరులున్నారు.

# కుల వృత్తులను ప్రోత్సహించిన బీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపించాలి : మంత్రి చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్ , నవంబర్ 21: కుల వృత్తులను ప్రోత్సహించి ఆదుకున్న బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు అడిగే హక్కు ఉందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని కులాలు తమతమ వృత్తులను బలోపేతం చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని వెల్లడించారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు.

కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రావాలనే దురాశతో ఉన్న కాంగ్రెస్‌ను ఖతం పట్టించాలన్నారు. పేదల నుంచి ఉన్నత వర్గాల వరకు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై అవగాహన కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్(అఓ ఐఅఖీ) అనేక ఆర్థిక, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.

# కదిలిన యువ ఓటర్ల చైతన్యం

## -జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, నవంబర్ 21:(నేటి నిజం ప్రతినిధి):జిల్లా లోని రెండు నియోజకవర్గాలలో (మెదక్, నర్సాపూర్) నవంబర్ 30న జరిగే ఎన్నికల లో 100% పోలింగ్ లక్ష్యం తో జిల్లా వ్యాప్తంగా స్వీప్ అధ్వర్యంలో అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఒ కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అందులో భాగంగా నేడు " వాక్ ఫర్ వోటు" (చింఒఐ ఈఖాఖీ ఖూఇ) అనే స్లోగన్ తో రాందాస్ చౌరస్తా నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగింది. ఇందులో సుమారు 2000 మంది యువ ఓటర్లు, భవిష్యత్తు ఓటర్లు, జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగిం పు సభలో యువ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన జిల్లా ఎన్నికల అధికారి. మాట్లాడుతూ నవంబర్ 30 న ,మీ యొక్క పోలింగ్ కేంద్రంలో ముందుగ పండగ వాతావరణంలో మీరే ఓటు హక్కు వినియోగించుకోవాలన్నార.ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే అ-ఎతిణతిశ్రీ యాప్ / 1950 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులందరూ మా యొక్క పిలుపు మేరకు 18 సంవత్సరాలు నిండిన అందరు ఓటరు గా నమోదు చేసుకున్న యువతరం ఖచ్చితంగా ఓటు ను వినియోగించుకోవాలని అన్నారు. తప్పని సరిగా కుటుంబ సభ్యులు అందరు ఓటింగ్ లో పాల్గొనేల చూడాలని హామీ ఇవ్వాలన్నారు. అనంతరం యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ. మహేందర్, డీఈవో రాధాకృష్ణ, డి ఐ ఈ ఓ సత్యనారాయణ, మెదక్ ఆర్ ఓ రాజేశ్వర్ , స్వీప్ నోడల్ అధికారి/ ఆచీూ బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఆజూూ, నాగరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు , అధ్యాపకులు మరియు కళాజాత బృందాలు పాల్గొన్నారు.

# ఎంపీవద్దిరాజు వైరాలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఘనస్వాగతం



ఖమ్మం, నవంబర్ 21:(నేటి నిజం ప్రతినిధి): బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా వైరా "ప్రజా ఆశీర్వాద సభ"కు విచ్చేసిన సంద ర్భంగా హెలిప్యాడ్ వద్ద ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, వైరా ఎమ్మెల్యే లావు డియా రాములు నాయక్, ఖమ్మం ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాత మధుసుధన్ రావు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ఘన స్వాగతం పలికారు.

# సడెన్ డెత్‌లకు కొవిడ్-19 వ్యాక్సిన్లు కారణం కాదు

## – ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడి

న్యూఢిల్లీ నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇటీవలి కాలంలో యువతలో నమోదవుతున్న ఆకస్మిక మరణాలతో కొవిడ్ వ్యాక్సిన్లకు ఎలాంటి సంబంధంలేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఐసీఎంఆర్) వెల్లడించింది. 'సడెన్ డెత్'లకు కొవిడ్-19 వ్యాక్సిన్లు కారణం కాదని తాజాగా నిర్వహించిన సమగ్ర అధ్యయనంలో తేలిందని పేర్కొంది. వాస్తవానికి కొవిడ్-19 వ్యాక్సిన్ కనీసం ఒక్క డోసు తీసుకున్నా మరణాల రిస్క్ తగ్గుతుందని తెలిపింది.

దేశవ్యాప్తంగా 47 తృతీయ స్థాయి హాస్పిటల్స్‌ను పరిగణనలో తీసుకొని అక్టోబర్ 1, 2021 నుంచి మార్చి 31, 2023 వరకు ఈ అధ్యయనాన్ని చేపట్టామని ఐసీఎంఆర్ తెలిపింది. 18-45 ఏళ్ల వయసు గ్రూపుల వారిపై అధ్యయనాన్ని చేశామని శాస్త్రవేత్తలు వెల్లడించారు. కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నవారిలో సహఅనుబంధ వ్యాధులు లేదా అకస్మాత్తుగా మృత్యువాతపడడాన్ని తాము గుర్తించలేదని, వారంతా ఆరోగ్యంగానే ఉన్నారని వెల్లడించారు. 729 కేసులు, 2,916 పర్యవేక్షణలను పరిశీలించగా వ్యాక్సిన్ తీసుకున్నవారిలో అకస్మాత్తు మరణాల రిస్క్ తక్కువగా ఉన్నట్టు బయటపడిందని తెలిపింది. రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకున్నవారిలో ఈ రిస్క్ మరింత తక్కువగా ఉందని వివరించింది. అయితే సింగిల్ డోసు ఈ స్థాయిలో రక్షణ ఇవ్వలేదని తేలినట్టు పేర్కొంది.

ఆకస్మిక మరణాలకు పలు కారణాలు..

కాగా దేశంలో ఆకస్మిక మరణాలు పలు కారణాల వల్ల ఉత్పన్నమవుతున్నాయని ఐసీఎంఆర్ పేర్కొంది. కొవిడ్ కారణంగా గతంలో ఆస్పత్రి పాలైన పరిస్థితులు, ఫ్యామిలీలో సడెన్ డెత్‌లు, మరణానికి 48 గంటల ముందు ఆల్కాహాలు తాగడం, మరణానికి 48 గంటల శారీరకంగా తీవ్రమైన శ్రమ వంటి కారణాలుగా ఉన్నాయని పేర్కొంది. మొత్తంగా చూస్తే ఆకస్మిక మరణాలకు వ్యక్తుల వ్యక్తిగత జీవిత విధానం, ఊహించని ఘటనలు కారణమవుతున్నాయని పేర్కొంది.

# బీజేపీకే దండోరా మద్దతు.. సునీల్




ఆదిలాబాద్, నవంబర్ 21:చెన్నూరు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి దుర్గం అశోక్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. ఇవాళ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ? ప్రధానమంత్రి మోడీ ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందిస్తూ.. తమ వర్గానికి పూర్తి మద్దతు ఇస్తామన్న హామీని విశ్వసిస్తూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి దుర్గం అశోక్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

దుర్గం అశోక్ సైతం గత కొన్ని ఏళ్ళుగా సామాజిక సేవాకార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ ప్రజలతో మమేకమై సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిహెచ్ జిల్లా నాయకులు కడారి రమేష్ మాదిగ, వడ్లకొండ సంజయ్ మాదిగ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీరబాబుని పరామర్శించిన పలువురు నేతలు



ఖమ్మం, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం కొండాపురం శ్రీవారి సీతారాంపురం గ్రామానికి చెందిన మాల నాయకుడు జెమ్మి వీరబాబు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో సీతారాంపురం నుంచి ఖమ్మం వస్తుండగా రోడ్డు మార్గములో మోటార్ సైకిల్ అదుపు తప్పి గాయాలపాలయ్యాడు.

చికిత్స నిమిత్తం అతను ఆరోగ్య హాస్పిటల్ లో చేరారు.

చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వీరబాబుని పరామర్శించిన వారిలో మాల నాయకుడు గుంతేటి వీరభద్రం, రాష్ట్ర నాయకులు దాసరి శ్రీను, మాల మహానాడు మిన్ను, తదితరులున్నారు.

# నిర్దేశిత గడువులోగా చౌక దుకాణాల కు ప్రజా పంపిణి బియ్యం

## –ఆమన్ గల్ గిడ్డంగి తనిఖీ చేసిన పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ రఘునందన్

రంగా రెడ్డి నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నిర్దేశిత గడువులోగా చౌక దుకాణాల కు ప్రజా పంపిణి బియ్యం చేర వేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. మంగళ వారం నాడు ఆయన ఆమన్ గల్ పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..రేషన్ దుకాణాల కు బియ్యం సకాలం లో అందేలా మూవ్మెంట్ చేయాలని స్పష్టం చేశారు. కొందరు డీలర్లు తమకు గిడ్డంగి నుంచి రేషన్ ఆలస్యంగా అందుతుందని ఫిర్యాదు చేసిన నేపథ్యం లో..గిడ్డంగి నిర్వహణ తీరు, తెన్ను ల పై ఆరా తీశారు. ఎన్ని లారీలు రవాణా అనుమతి కలిగి ఉన్నాయి. గోడౌన్ లో ఉన్న నిల్వల పరిమాణం ఎంత అన్న విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు

హైదరాబాదు నవంబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు బీసీ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుజ్జ కృష్ణ అభిమానుల మధ్య కేకును కట్ చేయగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రముఖ వ్యాపార వేత్త, విద్యావేత్త, తన విజ్ఞానాన్ని అందరికీ పంచాలన్న సత్సంకల్పంతో స్కూళ్లను స్థాపించి... పేదవారికి కూడా అందుబాటులో వైద్యము అందాలని హాస్పిటల్స్ నెలకొల్పిన మహా మనిషి "గుజ్జ సత్యం అని కొనియాడారు. తన అడుగుజాడల్లో నడుస్తూ గత దశాబ్ద కాలంగా బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం ఉద్యమాలు చేస్తూ వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి, బీసీల అభివృద్ధికి,, వారి సమస్యల కోసం పోరాడే ముందుకెలుతున్న గొప్ప వ్యక్తీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్. మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి కిరణ్ ములుగు మండల అధ్యక్షుడు గుండారపు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు

# దుర్మార్గులకు ఓటేస్తే ఐదేండ్లు ఏడ్సుక సావాలె.. డోర్నకల్ సభలో ఓటర్లకు సీఎం కేసీఆర్ హెచ్చరిక




డోర్నకల్, నవంబర్ 21: ఎన్నికల్లో బాగా ఆలోచించి ఓటేయాలని, ఆషామాషీగా దుర్మార్గులకు ఓటేస్తే ఐదేండ్లు ఏడ్సుక సావాలెనని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డోర్నకల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. యాడీన్ బాపూన్ రామ్‌రామ్ (మహిళలు, పురుషులు అందరికీ నా నమస్కారం) అంటూ సీఎం తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కురవి వీరభద్రస్వామి చాలా శక్తి ఉన్న దేవుడని, ఉద్యమం జరిగేటప్పుడు తాను ఇక్కడికి వచ్చి వీరభద్ర స్వామికి మొక్కానని, 'స్వామి మీ దయవల్ల తెలంగాణ రాష్ట్రం వస్తే.. నేనొచ్చి మీకు బంగారు మీసాలు సమర్పించుకుంటా' అని మొక్కుకున్నానని చెప్పారు. స్వామి దయవల్ల తెలంగాణ వచ్చిందని, తాను గూడా మొక్కు చెల్లించుకున్నానని సీఎం తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

'ముఖ్యంగా నేను మీకు చెప్పదలుచుకున్నది ఏమిటంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినా రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చిన దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకుపోతున్నయ్. మన దేశంలో ఆ పరిస్థితి రావాలె. జనం బాగా ఆలోచించి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలె. సరైన పార్టీని గెలిపించుకోవాలె. ప్రజాస్వామ్యంలో మీకు ఉండే ఒకే ఒక్క ఆయుధం మీ ఓటు హక్కు. దాన్ని దుర్మార్గులకు వేస్తే ఐదేండ్లు ఏడ్సుక సావలె. మంచి వాళ్లకు వేస్తే మన తలరాతను మంచిగ రాస్తరు. రాష్ట్రం ఐదేళ్ల భవిష్యత్తును మీ ఓటు నిర్ణయిస్తది. కాబట్టి ఆషామాషీగా ఓటు వేయొద్దు. మీ తండాల్లో, గ్రామాల్లో ఎవరికి ఓటు వేయాలనే దానిపై చర్చ పెట్టండి. అభ్యర్థులు ఎలాంటోళ్లు..? ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీలు ఎలాంటివి అనే చర్చ జరగాలె. ఏ అభ్యర్థి ఏం జేసిండు..? ఏ పార్టీ ఏం జేసింది..? అనే అంశాలు చర్చకు రావాలె. ఈ విధంగా చర్చ జరిగితేనే రాయేదో.. రత్నమేదో ఏర్పడుతది' అన్నారు.

'బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ సాధన కోసం. తెలంగాణ ప్రజల హక్కుల రక్షణ కోసం. కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో ఏం జరిగింది..? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగింది..? అనేది మీరు ఆలోచన చేయాలె. అలా ఆలోచించి ఓటేస్తేనే మంచి ప్రభుత్వం అధికారంలోకి వస్తది. కాంగ్రెస్ హయాంలో రూ.200 పెన్షన్ ఇచ్చేటోళ్లు. మేం వచ్చినంక దాన్ని ముందుగా రూ.1000 చేసినం. తర్వాత రూ.2 వేలకు పెంచుకున్నం. ఇక ముందు రూ.5 వేలకు పెంచుకోబోతున్నం. మేం అధికారంలోకి వచ్చినప్పుడు కరెంటు లేదు. నీళ్లు లేవు. పేరుకే కాలువలు ఉండె తప్ప ఎన్నడూ నీళ్లను కండ్ల జూడలే. డోర్నకల్‌లో అయితే కాలువల్లో చెట్లు మొలిచినయ్. ఇయ్యన్నీ ఎట్ల బాగు జెయ్యాలె అని జెప్పి బీహార్ నుంచి ఆర్థికవేత్త జీఆర్ రెడ్డిని ఇక్కడికి రప్పించుకున్నం. ఆయన మన తెలంగాణ బిడ్డనే. ఆయనతో కలిసి అనేక మంది ఆర్థికవేత్తలతో చర్చించి ప్రజా క్షేమం కోసం ఓ మార్గం పట్టినం' అని సీఎం వెల్లడించారు

# ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి

## – బీఆర్ఎస్,బిజెపి ఓటమేలక్ష్యం

## – ఖమ్మం నియోజకవర్గ సమావేశంలో పోటు ప్రసాద్

ఖమ్మం, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నవంబరు 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి ఓటమే లక్ష్యమని తదనుగుణంగా పని చేయాలన్నారు. మంగళవారం సిపిఐ ఖమ్మం నియోజకవర్గ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని బీఆర్ఎస్ ని ఓడించకపోతే నిరుద్యోగం, అవినీతి మరింత ప్రభలుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో నీళ్ల కోసం కట్టిన ప్రాజెక్టులు అవినీతి మయమయ్యాయని నిధులు కేసిఆర్ కుటుంబానికి చేరాయని, నియమాకాల ఊసే లేదని ప్రసాద్ తెలిపారు. కేంద్రంలోని బిజెపి మతాల పేరిట, కులాల పేరిట




విభజన తీసుకువచ్చి లబ్ది పొందాలని ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులలో సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా బరిలోకి దిగాయన్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఐక్యతతో పనిచేసినప్పుడే 10కి 10 స్థానాల్లో విజయం సిద్ధిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, యానాలి సాంబ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి నుంచే ఓటింగ్ వేయించి అధికార బృందం



మహబూబాబాద్, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023లో భాగంగా భారత ఎన్నికల సంఘం 80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగింది. పెద్దవంగర మండలంలో మొత్తం 82 మంది ఇంటి నుండి ఓటు వేసుకోవడానికి ఫార్మ్ 12ఆ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా మంగళ వారం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొరిపల్లి, మోత్య తండా,ఆర్సీ తండా, పోచారం గ్రామాలలో 80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటి నుంచే రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటు వేయించి ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసు భద్రత మధ్య వీడియోగ్రఫీ జరిపించిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పాలకుర్తి రిటర్నింగ్ ఆఫీసర్ ముందు జమ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు సురేందర్, రజిత, మణికుమార్, రమాదేవి, పోలీసు సిబ్బంది మరియు బిఎల్వోలు పాల్గొనడం జరిగినది.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘన.. విజయ రమణారావుపై గోనె ప్రకాష్ ఆరోపణలు

న్యూఢిల్లీ, నవంబర్ 21:పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావుపై మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో కొన్ని విషయాలు దాచిపెట్టి ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని ఆరోపించారు. ఇవ్వాల (మంగళవారం) ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశం విజయ రమణారావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రమణారావుకు రెండు పాన్ కార్డులు ఉన్నాయని, గత ఎన్నికల్లో ఒక పాన్‌కార్డు నెంబర్ తనదిగా చూపిన ఆయన ఈసారి ఎన్నికల్లో మరో నెంబర్ తనదిగా చూపారని అన్నారు.

ఆయనపై కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ), ఇన్‌కమ్ ట్యాక్స్ (ఐటీ), కేంద్ర హోంశాఖ, కేంద్ర ఆర్థిక శాఖ సహా పలు ఏజెన్సీలకు ఫిర్యాదు చేశానని గోనె తెలిపారు. విజయ రమణారావు తప్పులు తేలితే ఆరేళ్ల పాటు ఎన్నికలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, అందుకే పెద్దపల్లి ప్రజలు ఆయనకు ఓటేస్తే ఆ ఓటు వృధా అవుతుందని వ్యాఖ్యానించారు. 30 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి ప్రభుత్వాన్ని మోసగిస్తూ వచ్చారని ఆరోపించారు. ఆయనకు హాంకాంగ్‌లో కూడా ఆస్తులు ఉన్నాయని, అక్కడి బ్యాంకుల్లో పెద్ద ఎత్తున నగదు జమ చేశారని అన్నారు.

ఈ చర్యలు ఫారిన్ ఎక్స్ఛేంజ్ అండ్ మేనేజ్మెంట్ యాక్ట్ (ఫెమా) ఉల్లంఘనలేనని, వీటిపై ఈడీ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. విచారణలో అన్ని విషయాలు బయటపడతాయని, జైలుకు కూడా వెళ్తారని గోనె ప్రకాష్ అన్నారు. హైదరాబాద్ వెళ్లిన తర్వాత అక్కడి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

# ప్రచార ఆర్భాటమే.. అభివృద్ధి లేదు ..

## బీ ఆర్ ఎస్ పై ఫడ్నవీస్ విమర్శలు

మహారాష్ట్ర , నవంబర్ 21: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం దోమలగూడలో బీజేపీ అభ్యర్థి పూస రాజు తరపున పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రచారం ఆర్భాటం తప్ప కేసీఆర్ వల్ల తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శనాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.

### తెలంగాణలో మాఫియా రాజ్యం: కిషన్ రెడ్డి

తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్‌రెడ్డి. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఎలాంటి లాభం ఉండదని, తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం , నవంబర్ 21:తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం గ్రామం కేబీ తండాకు చెందిన 40 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, మినాజ్ పటేల్, కరోళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో, పెండ్యాల గ్రామానికి చెందిన 50 మంది ముస్లిం మహిళలు, గ్రామ సర్పంచ్ మంత్రి సంధ్యారాజేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటమి తప్పదని, ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన నియోజక వర్గంలో ఎగిరేది గులాబీ జెండానే నని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ అఖండ విజయం సాధించబోతుందని అన్నారు.

గడిచిన ఐదేండ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉన్నందునే ప్రజలను ఓట్లుఅడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ఎన్నడూ కానరాని నాయకులు ఓట్ల పండుగలు రాగానే ఇండ్ల ముందు దర్శనమిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన యాదయ్య, అంబయ్య యాదవ్, ఆనందం, కాకి కుమార్, మనోహర్, దుడ్డు క్రిష్ణయాదవ్, అశోక్, మోతిలాల్ నాయక్, బాలునాయక్, రాజు, ఎస్కే ఆజాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

